# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

సోమవారం

18.08.2025




## భారీ వర్షాలతో నిండా మునిగిన చోడవరం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రెండు రోజులుగా కూరుస్తున్న భా రీ వర్షాలతో చోడవరం పట్టణం నిండా మునిగి చెరువులను తలపిస్తోంది. రెండు రోజులుగా కురుస్తున్న వానలతో ప్రధాన రహదారుల్లో నీరు బాలాజీ నగర్, పూర్ణా థియేటర్, బానయ్య కోనేరు, చీడికార్డ్ రోడ్, రెల్లి వీధి, మెయిన్ రోడ్డు, రత్నం రెస్టారెంట్ దగ్గర, పాత బస్టాండు, తదితర ప్రాంతాలు మునిగి పోయాయి. బి.ఎన్. రోడ్ తో సహా పట్టణంలో రహదారుల్లో మొల లోతు నీరు పొంగి ప్రవహిస్తోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తుండడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో మురికి నీరు వాన నీరు రోడ్లపైనే ప్రవహిస్తూ అంటువ్యాధులు వ్యాప్తి చెందే విధంగా పరిస్థితులు సంక్రమిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు దీనిపై తక్షణమే అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు ప్రజా సంఘాల వారు కోరుతున్నారు.



## కురుస్తున్న వర్షాలు పొంగుతున్న గడ్డలు స్తంభించిన రాకపోకలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం నియోజకవర్గం లోని బుచ్చయ్యపేట మండల పరిధిలో గల విజయరామరాజుపేట వద్ద కాజ్వేపై నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా అల్పపీడనం ప్రభావంతో ఉరుములు మెరుపులతో విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతోఅనకాపల్లి జిల్లా చోడవరం వడ్డాది వెళ్లే మార్గంలో తాత్కాలిక కాజ్వే పైనుండి వరద నీరు పారడంతో వాహనాలకు అంతరాయం ఏర్పడింది. అనకాపల్లి వైజాగ్ నుండి నర్సీపట్నం పాడేరు వెళ్లే వాహనాలకు ఈ రహదారి మార్గంలో వాహనాలు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



## యూరియా కొరతపై రాజకీయం చేయటం సరికాదు

అడిగిన వెంటనే యూరియా సరఫరా చేయిస్తున్న ప్రభుత్వ విప్

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు

శాత్రాజుపల్లిలో బర్తే గిఫ్టుగా యూరియా బస్తా ఇవ్వటం ప్రభుత్వాన్ని బద్నామ్ చేయడమే..

బర్తే గిఫ్ట్ లో సింగిల్ విండో చైర్మన్ ఉండడాన్ని ఖండించిన పాలకవర్గ సభ్యులు..

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ ప్రాథమిక సహకార సంఘం పరిధిలో యూరియా కొరతా ఉందని చెప్పగానే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి యూరియా సరఫరా చేయిస్తున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వేములవాడ ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రాథమిక సహకార సంఘం సమీపంలో వారు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి శాత్రాజుపల్లి లో ఓ రైతు జన్మదిన వేడుకల్లో యూరియా సంచిని గిఫ్టుగా ఇవ్వటం ప్రభుత్వాన్ని బధనం చేయడమే అన్నారు. బర్తే వేడుకల్లో సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొనడం పట్ల వారు తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు యూరియా సరఫరా చేయడంలో ముందుండి సహకరించాలి కానీ ఇలా జన్మదిన వేడుకల్లో యూరియా కొరత ఉన్నట్లు గిఫ్ట్ గా యూరియా బస్తా ఇవ్వటం అందులో చైర్మన్ పాల్గొనడం సరికాదన్నారు రైతులకు అందుబాటులో ఉండి యూరియా ను సరఫరా చేయాల్సిన బాధ్యత చైర్మన్ పై ఉందన్నారు. వేములవాడ పరిధిలోని చెక్కపల్లి వట్టెంల గోదాముల్లో ఇప్పటికే యూరియా బస్తాలను సరఫరా చేశామని వారు గుర్తు చేశారు. ఇంకా రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహాయంతో రైతులకు అందజేస్తామన్నారు.



## పెరుగుతున్న గోదావరి వరద ఉధృత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఎగువప్రాంతంలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో కొవ్వూరు గోపాద క్షేత్రం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది అధికారులు గోదావరి నీటిమట్టం శరవేగంగా పెరుగుతుంది. గోదావరి నదికి వరద ఉధృత దృష్ట్యా ప్రజలు ఎవరు నదిలోకి వెళ్లడం కానీ ఈతకు,చేపల పట్టడానికి వెళ్లకూడదని నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.




## ఆత్మహత్య నివారణ పద్ధతులపై వెబినార్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిరిసిల్ల జిల్లా లో జాతీయ సామాజిక సేవా వారోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో జాతీయ సామాజిక సేవా వారోత్సవం 2025 లో భాగంగా కాకతీయ యూనివర్సిటీ సామాజిక శాస్త్రం మరియు సామాజిక సేవా విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వెబినార్ నిర్వహించబడింది ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నం చందర్ సోషల్ వర్క్ విద్యార్థులకు "ఆత్మహత్య నివారణ పద్ధతులు" అనే అంశంపై ఆన్‌లైన్‌లో మార్గదర్శనం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువతలో ఆత్మహత్యా ప్రవర్తన పెరుగుతున్నదని దీనిని ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలిపారు కుటుంబం స్నేహితులు అధ్యాపకులు ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటే అనేక ప్రాణాలను రక్షించవచ్చని సూచించారు.

ఆత్మహత్య ముందుగానే గుర్తించే సూచనలు వివరిస్తూ తరచూ నేను బతకడం అవసరం లేదనిపిస్తోంది" "నేను లేకపోతే బాగుంటుంది వంటి మాటలు మాట్లాడుతారని అన్నారు సామాజిక సంబంధాల నుండి దూరమవడం ఒంటరిగా ఉండడాన్ని ఇష్టపడటం నిద్ర ఆహారపు అలవాట్లలో అకస్మాత్తుగా మార్పులు రావడం చదువు పని పట్ల ఆసక్తి కోల్పోవడం తీవ్ర నిరాశ నిస్పృహ డిప్రెషన్ భావాలను వ్యక్తపరచడం మందులు మద్యం లేదా హానికర పదార్థాల వినియోగం పెరగడం స్వీయహానికర ప్రవర్తన సంకేతాలు వ్యక్తుల్లో కనిపిస్తాయని అన్నారు. ఇలాంటి లక్షణాలు గమనించినప్పుడు తల్లిదండ్రులు స్నేహితులు ఉపాధ్యాయులు వెంటనే స్పందించి కౌన్సెలింగ్ లేదా నిపుణుల సహాయం తీసుకోవడం అత్యవసరం అని పున్నం చందర్ తెలిపారు అలాగే భవిష్యత్తులో సోషల్ వర్క్ విద్యార్థులు సమాజంలో




మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు కౌన్సెలింగ్ సేవలు సహాయక వాతావరణం సృష్టించడం వంటి బాధ్యతలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ప్రొఫెసర్ యం స్వర్ణలత మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకు సమస్యలతో పాటు సోషల్ వర్క్ యొక్క ప్రాధాన్యత పెరుగుతున్నదని అన్నారు సామాజిక శాస్త్రం సంఘ సంక్షేమ శాస్త్రం బోర్డు ఆఫ్ స్టడీస్ ప్రొఫెసర్ యం. ఐలయ్య అధ్యాపకులు డాక్టర్ కె. సుభాష్ డాక్టర్ యస్. సాహితి మరియు పరిశోధక విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ యువజన సంఘం రావిరాల కమిటీ ఎన్నిక

సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా

పులియోజు వెంకటాచారి. ఎన్నిక


సర్దార్ పటేల్ యువజన సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తా

**లిమహేశ్వరం,ఆగస్టు 17, (నీలగిరి వార్త)**

సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా పులియోజు వెంకటాచారి ని ఎన్నుకోవడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా పులియోజు వెంకటా చారి,ఉపాధ్యక్షుడుగా లింగం తిరుమలేష్ ,ప్రధాన కార్యదర్శి పాల్వాయి నవీన్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఉప్పునుతుల వెంకటేష్,కోశాధికారి లింగం వికాస్,సాంస్కృతిక కార్యదర్శి పాల్వాయి సత్యనారాయణ,ఉత్సవ కార్యదర్శి తూళ్ళు ఉదయ్ కర్ణ,కార్యనిర్వాహక కార్యదర్శి కందిరీగల విజయ్ కుమార్,క్రీడా కార్యదర్శి' కాసుల శివకుమార్,వ్యాయామ కార్యదర్శి గున్నాల మలేష, మీడియా కన్వీనర్ గున్నాల శ్రీనివాస్,భవనం ఇంచార్జి పోలెమోని వెంకటేష్,లోన్స్ ఇంచార్జి లింగం రాజు కుమార్,బహుమతుల ఇంచార్చి కాసుల అనిల్,కార్యవర్గ సభ్యులు కర్రె శ్రీకాంత్,యేరుకల హరిప్రసాద్,అనేమోని అకిల్ లింగం వేణు,ఉప్పునుతుల దినేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటాచారి మాట్లాడుతూ సర్దార్ పటేల్ యువజన సంఘం 1984 లో ప్రారంభ మైందని వ్యవస్థాపకులు నోముల దామోదర్ 10 మందితో ప్రారంభమైన సంఘం నడుస్తుందని 200 మంది,ఒక ఎకరం క్రీడా మైదానం, ఒక వ్యాయామ శాల, క్రీడా సామగ్రి జిమ్, సమావేశాల హాల్ సదుపాయాలు ఉన్నాయని అన్నారు. పులియోజు వెంకటా చారి 8వ అధ్యక్షునిగా 15-8-25న ఎన్నుకో పడ్డారు.ముచ్చటగా 3వ సారీ అధ్యక్ష పదవిని ఎన్నికయ్యారు.



అపారమైన అనుభవం, రాజకీయ చతురత అడ్మినిస్ట్రేషన్, నిర్వహణ, ఓపిక, సహనం, సమన్వయ బావం, విధ్యావంతుడైన సోషల్ సర్వీస్ మ్యాన్, సమస్యలు పరిష్కరించడంలో దిట్ట తన అనుభవంతో సర్దార్ పటేల్ యువజన సంఘం మరోసారి అభివృద్ధిలో దూసుకుపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## నిబంధనలు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు

గణేష్ మండపాల వద్ద పోలీస్ శాఖ వారి అనుమతితో

చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి

వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పోలీస్ స్టేషన్లో పట్టణ పరిధిలోని డిజే యజమనులతో సమావేశం నిర్వహించి డిజే యజమానులు పోలీస్ వారి సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డిజే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డిజే లు నిర్వహించిన యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ శోభయత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని అధిక శబ్దాలు చేసే డిజే ల వలన చిన్న పిల్లలు విద్యార్థుల చదువుకు వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డి.జే నిర్వహకులపై డయల్100 కాల్స్ వస్తున్నాయని వేములవాడ పట్టణ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డిజే లకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు.

## టిప్పర్ లారీ అసోసియేషన్ ఎన్నికలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గం ఐ పంగిడిలో ఆదివారం శ్రీ థుర్గా భవాణి టిప్పర్ లారీ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు సాయిబాబా గుడి ప్రాంగణంలో బ్యాలెట్ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది.ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా రాచూరి శ్రీనివాస్ ,వైస్ ప్రెసిడెంట్ గా మఢిచర్ల వేంకటేష్ గెలుపొందారు అలాగే కార్యదర్శి గా పాపోలు వీర వెంకట సత్యనారాయణ, కోశాధికారి గా వీరాబత్తుల మణికంఠ ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.ఈ పోలింగ్ లో 85మంది లారీ యజమానులు ఓటింగ్ పాల్గొన్నారు.ప్రసిడెంట్ అభ్యర్థి రాచూరి శ్రీనివాస్ కు 73ఓట్లు,వైస్ ప్రెసిడెంట్ మడిచర్ల వేంకటేష్ కు 78ఓట్లు రావటం జరిగింది.ఈ ఎన్నికను పెరుగు సాంబశివరావు,రాచపోతు నారాయణ సభ్యులు పర్యవేక్షణలో పోలింగ్, లెక్కింపు జరిగింది.



## చందుర్తి ఇండియన్ గ్యాస్ గోదాంలో చోరీ 7,000 నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి గ్రామంలో గల దీక్షిత్ ఇండియన్ గ్యాస్ గోదాం లో చోరీ జరిగింది చందుర్తి ఎస్ఐ జె. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.ఆ గోదాం యజమాని 16 వ తేది సాయంత్రం తాళం వేసి ఇంటికి వెళ్లగా ఆదివారం 17వ ఉదయం 8 గంటలకు తిరిగి వచ్చి చూడగా ఆఫీస్ రూమ్ గోడకు రంధ్రం చేసి లోపలికి చొరబడ్డారని తెలిపారు ఆఫీస్ లోని రికార్డులు చెల్లా చెదురుగా పడి ఉండగా 7,000 నగదు గల్లంతైనట్లు యజమాని ఫిర్యాదు చేశారు.

దీనిపై కేసు నమోదు చేసి వేలిముద్ర నిపుణులు క్లూస్ టీమ్ ఆధ్వర్యంలో ఆధారాలు సేకరించడమే కాకుండా సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు



# రెండు,మూడు పథకాలతోనే సంబరాలొద్దు

## మిగిలిన వాటిపై ప్రజలు ప్రశ్నిస్తారు జాగ్రత్త

## కూటమి సర్కార్ కు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరిక

**మార్కాపురం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 17**



అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా సూపర్ సిక్స్ లో కేవలం మూడంటే మూడు హామీలను అమలు చేసి మొత్తం తన ఎన్నికల మేనిఫెస్టోనే అమలు చేసేసినట్లు కూటమి సర్కార్ సంబరాలు చేసుకొంటోందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. సూపర్ సిక్స్ లో ఇంకా మిగిలిన హామీలను కూటమి సర్కార్ విస్మరించినా ప్రజలు మాత్రం గుర్తుపెట్టు కొంటారని, వాటిని కూడా అమలు చేయకపోతే ఎన్నికల్లో ఓటమితో గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన సమయంలో రెండేళ్లు కరోనా కారణంగా ఆర్థిక పరిస్థితి స్థంభించిపోయినా మూడేళ్లలోని చేసిన హామీలతోపాటు చేయని హామీలను కూడా వైయస్ జగన్ అమలు చేసి చూపించారని ఆయన గుర్తుచేశారు. అందుకే ఇపుడు వైయస్ జగన్ ను రాష్ట్ర ప్రజలు గుర్తుచేసుకొంటున్నారని, కూటమి సూపర్ సిక్స్ హామీలకు మోసపోయామన్న భావనతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ఎపుడొస్తాయా కూటమి సర్కార్ ఎపుడు ఓడిస్తామా అని ప్రజలే ఇపుడు ఆత్రుత్తగా ఎదురు చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీల అమలుకు వైయస్ జగన్ తరహా సంకల్పం కావాలి, ప్రజలను మభ్యపెట్టి తప్పించుకొనే తన నైజాన్ని చంద్రబాబు మరోసారి బయటపెట్టుకొన్నారని ఆయన విమర్శించారు.

# ఘనంగా ఏ.పి.యూ. డబ్ల్యూ.జె ఆవిర్భావ దినోత్సవం

## - పాఠశాలలో మొక్కలు నాటిన విలేఖరుల బృందం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరంలో ఆదివారం విలేఖరుల జాతీయ సంఘం (ఏ.పి.యూ.డబ్ల్యూ.జె) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏ.పి.యూ.డబ్ల్యూ.జె చోడవరం సంఘం అధ్యక్షుడు డి.వి.ఎం.నాయుడు అధ్వర్యంలో విలేఖరుల బృందం కె.కోలనీ ప్రాధమిక పాఠశాలలో మొక్కలు నాటి, పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సంధర్భంగా అధ్యక్షుడు నాయుడు మాట్లాడుతూ విలేఖరుల సంక్షేమానికి, వారి హక్కులు కాపాడేందుకు సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి వుందని తెలియజేశారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరులు వేపాడ జోజి, కోవెల శ్రీనివాసరావు, ప్రగడ శ్రీనివాసరావు, పుట్టా శ్రీనివాసరావు, కొప్పాక భాస్కర్, నైదాన రాజగోపాల్, దేవరపల్లి నవ కుమార్, వేగి మహాలక్ష్మి నాయుడు, డి.వి.సత్యనారాయణ, సానా సతీష్, శ్రీనాధు వెంకట రఘు, పి.వి.సత్యనారాయణమూర్తి, కె.కోలనీ పాఠశాల ఎస్.ఎం.సి కమిటీ చైర్మన్ నేమాల హరి పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న ప్రముఖ సామాజిక సేవకర్త డి. ఓం ప్రకాష్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 17 :**

హైదరాబాద్ ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నారాయణఖేడ్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన అస్రా బేగం డెంగ్యూ వ్యాధితో ప్లేట్లెట్స్ ఓ నెగిటివ్ ప్లేట్లెట్స్ పడిపోవడం వలన ఓం ప్రకాష్ గారి తెలియజేయడం జరిగింది

మానవ ధ్రుపాతంతో ప్రముఖ సామాజిక సేవకర్త,ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డి. ఓం ప్రకాష్ గారు వర్షానికి సైతం లెక్క చేయకుండా నారాయణఖేడ్ నుండి హైదరాబాద్ నగరానికి వెళ్లి తన అరుదైన ఓ నెగిటివ్ గ్రూప్ ప్లేట్లెట్స్ ను అందియడం జరిగింది ఓం ప్రకాష్ గారు చేసే సేవల గురించి నారాయణఖేడ్ ప్రాంతం మే కాకుండా సంగారెడ్డి జిల్లా వాసులు ఓం ప్రకాష్ గారిని అభినందిస్తున్నారు

నారాయణఖేడ్ ప్రాంతంలో సేవా అనగానే గుర్తుకొచ్చే మొదటి వ్యక్తి డి ఓం ప్రకాష్ గారు అని ప్రజల యొక్క నానుడి





# అర్హుల ఫించన్లు తొలగింపు

## పాలకులు, అధికారుల నిర్వాకంతో లబోదిబోమంటున్న దివ్యాంగులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



పాలకులు, అధికారుల నిర్వాకంతో అర్హులైన వారి ఫించన్లు తొలగించడంతో దివ్యాంగులు లబోదిబోమంటున్నారు. మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన ఓబుల్ రెడ్డి ప్రసాద్ పుట్టుకతో వికలాంగుడు. కాని ఈ దివ్యాంగుడుని అనర్హుడు అంటూ పింఛన్లు తొలగించారు. అలాగే వేచలం గ్రామానికి చెందిన లెక్కల సూర్యనారాయణ పుట్టుకతోనే పోలియో. అయినను పింఛన్ తొలగించారు. ప్రతీ గ్రామంలో అనర్హులు అంటూ రాజకీయ లబ్ధి పొందేందుకు 50 నుండి 100కు పైగా అర్హులైన దివ్యాంగులను పింఛను జాబితాల నుండి తొలగించారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో పరిశీలనకి వెళ్ళినప్పుడు వీరిని దివ్యాంగులుగా అనర్హులు అంటూ పింఛను జాబితాల నుండి తొలగించారు కొందరు చోటా కూటమి నాయకులు 10 వేల రూపాయలు నుంచి 15 వేల రూపాయల వరకు చేతులు తడిపితే వారి పేర్లు పింఛన్ జాబితాలో ఉంచారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమర్థులైన వైద్యాధికారులు న్యాయమూర్తులచే తగిన విచారణ జరిపి అర్హులైన దివ్యాంగులకు అందరికీ పింఛన్లు మంజూరు చేసి రక్షించాల్సిందిగా వారు కోరుతున్నారు. అనర్హులను తొలగించి అర్హులైన వారికి న్యాయం చేయాలని, పింఛన్ మీదే ఆధారపడి బతుకుతున్న వారి పొట్టకొట్టొద్దని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విజేత హై స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 17 :**

నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణ, రాధల వేషధారణతో ఆకట్టుకుని అందరినీ అలరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, భజనలతో వేదికను కలకళాలడించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీకృష్ణుని జీవితచరిత్రలోని ధర్మం, న్యాయం, నీతి ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలి. విద్యతో పాటు సంస్కారం, సంప్రదాయాలను కూడా పిల్లలు అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# జగన్నాథ్ పూర్‌లో గోమాతకు అంత్యక్రియలు

## భజనల నడుమ పూజలు కన్నీటి పర్యంతమైన గ్రామస్తులు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 17 :**

నారాయణఖేడ్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో గోమాత అంత్యక్రియలు ఆదివారం భక్తి భరితంగా జరిగాయి. గ్రామ హనుమాన్ మందిరానికి చెందిన ఆవు ఆకస్మికంగా మృతిచెందడంతో గ్రామస్తులంతా ఒక్కటై భజనలు చేస్తూ పూజలు నిర్వహించారు. గోమాతకు చివరిసారిగా హారతులు ఇచ్చి, శాస్త్రోక్తంగా అంత్యక్రియలు జరిపారు. గోమాత మృతదేహాన్ని చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతతో సహా విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్ లో 13 మంది సైనికులు హతం

**న్యూఢిల్లీ, ఆగస్టు 17: నీలగిరి వార్త ప్రతినిధి**

ఆపరేషన్ సిందూర్ వల్ల 13 మంది సైనిక అధికారులు సహా మొత్తం 50కిపైగా ప్రాణాలను కోల్పోయినట్టు పాకిస్థాన్ ఎట్టకేలకు అంగీకరించింది. పాక్ అధికార వర్గాలు శనివారం ఒక ఆంగ్ల టీవీ చానల్ కు ఈ విషయాన్ని నిర్ధారించాయి. ఆపరేషన్ సిందూర్ కారణంగా తమకు భారీగా ప్రాణ నష్టం జరిగినట్టు మూడు నెలల తర్వాత ఇప్పుడు పాకిస్థాన్ అంగీకరించింది. భోలారీ వైమానిక స్థావరంపై భారత దాడిలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్ మరణించిన విషయాన్ని అతనికి మరణానంతరం ప్రెసిడెన్సీ అవార్డును ప్రదానం చేయడం ద్వారా పాకిస్థాన్ తాజాగా నిర్ధారించింది.ఆపరేషన్ సిందూర్‌లో చనిపోయిన మిలిటరీ అధికారులకు పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం(ఆగస్టు 14) సందర్భంగా గురువారం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్ష భవనంలో అవార్డులను ప్రదానం చేశారు. వీరిలో హవల్దార్ ముహమ్మద్ నవీద్, నాయక్ వకార్ ఖాలిద్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్ తదితరులకు మరణానంతరం తంఘా-ఐ-బసలత్ అవార్డులు దక్కాయి. నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, సిపాయి అదీల్ అక్బర్ తదితరులకు తంఘా-ఐ-జురత్ అవార్డులను అందజేశారు.

# 32వ డివిజన్ వినాయక కాలనీలో పోచమ్మ బోనాల పూజలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లోని వినాయక కాలనీ వాసులు శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన పోచమ్మ బోనాలు పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించానాని అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గారిని వినాయక కాలనీ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గారితో పాటు స్థానిక నాయకులు శోభన్ బాబు, రాజేశ్వరరావు, ప్రవీణ్, మాటేటి శ్యామ్, అశోక్, శ్రీకాంత్, ఐశ్వర్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్


**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



జిల్లాలో వాతావరణ హెచ్చరికలు కొనసాగుతున్న నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం దృష్ట్యా రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. భారీగాకురుస్తున్న వర్షాల కారణంగా పంటలకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున, రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పంటల రక్షణ కోసం రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం అత్యవసరమని ఆమె సూచించారు.

# హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు : ఆది శ్రీనివాస్

**హైదరాబాద్ ఆగస్టు 17 నీలగిరి వార్త ప్రతినిధి**



కాళేశ్వరం ప్రాజెక్టుపైన మాజీ మంత్రి హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శిం చారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేసింది మీరు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. ఆనాడే తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా.. అని నిలదీశారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మేడిగడ్డ కూలిందని హరీష్ రావుకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డలో నీళ్లు నిల్వ చేయవద్దని చెప్పిందని పేర్కొన్నారు.కాళేశ్వరం కట్టింది మీ హయాంలోనే.. కూలింది కూడా మీ హయాంలోనే అని ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు బాంబులు పెట్టారని, కుట్ర చేశారని హరీష్ రావు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ముందు మీరు మీ పార్టీని చక్కదిద్దుకోవాలని సూచించారు. ఎప్పుడు నీళ్లు నింపాలో, ఎప్పుడు వదలాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసని చెప్పుకొచ్చారు. మీ అవినీతి అక్రమాల వల్లనే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరం తెలంగాణకు గుది బండలా మారిందన్నారు. మేడిగడ్డలో నీళ్లు నిల్వచేసి ఆ బ్యారేజ్ కొట్టుకుపోయి తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని హరీష్ రావు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. తాము అన్ని ప్రాజెక్ట్‌లు నింపుతాం.. రైతులకు నీళ్లు ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. హరీష్ రావు బురద రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం

**హైదరాబాద్ సిటీ ఆగస్టు 17 నీలగిరి వార్త ప్రతినిధి**

హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు ఆదివారం అధికారులతో కలిసి పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రి పొన్నం ప్రభాకర్ లు స్థల పరిశీలన చేశారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా.. ట్యాంక్ బండ్ బోట్స్ క్లబ్ పక్కన గల ఖాళీ స్థలంలో పాపన్న గౌడ్ గారి విగ్రహాని ప్రతిష్టాపన భూమి పూజ చేసేందుకు ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం అధికారులని ఆదేశించింది. బహుజన ధీరుడు గోల్కొండ ఖిలా ను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని గౌడ కులస్థులు ఎన్నో రోజుల నుండి డిమాండ్ చేస్తున్నారు.



# అంతా మా ఇష్టం.. ఎవరేం..పీ....?

**బారుగా మారిన మద్యం షాపు!!!**

**నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు!!!?**

**హ్యూమన్ రైట్ రిపోర్టర్ ని అంటున్న సేల్స్ మెన్!??**

**మద్యం షాపులోనే గ్లాసులు వాటర్ ప్యాకెట్ల విక్రయాలు!?**

**పాడేరు/ముంచంగీ పుట్:**

**నీలగిరి వార్త ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్న సంబంధిత శాఖ స్పందించకపోవడం గమనార్హం. మద్యం షాపును బారుగా మార్చి వాటర్ ప్యాకెట్లు గ్లాసులు తినుబండారాలు విక్రయిస్తున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీ రక్తనట్లు వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోనే గల తిరుమల వైన్స్ లో జరుగుతున్న అక్రమ విక్రయాలపై విలేకరులు ఫోటోలు తీస్తుండగా నేను హ్యూమన్ రైట్స్ రిపోర్టర్ ని, మమ్మల్ని ఎవరేం పీ.... లేరు మీ విలేకరులు అయితే ఎవరికి గొప్ప అంటూ సేల్స్ మెన్ చిందులు వేయడం గమనార్హం.మద్యం షాప్ లో నిబంధనలకు విరుద్ధంగా గ్లాసులు వాటర్ ప్యాకెట్లు మందుబాబులకు విక్రయించడమే కాకుండా మద్యం షాపు పక్కనే తిను బండారాలను సైతం పెట్టి విక్రయిస్తున్నారనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి.ఇక్కడ నాకు మించిన సామ్రాజ్యమే లేదు, నేను హెూమంగి రాజుని నాకు ఒక బ్రాండ్ ఉంది, దాని పేరు హ్యూమన్ రైట్స్ విలేకరిని నన్ను ఎదిరించే వారు ఎవరైనా ఉన్నారా ఒక ఆఫ్ట్రాల్ రిపోర్టర్ లు వచ్చి ఫోటోలు తీస్తే భయపడేది ఎవరూ లేరు అంటూ చిందులు వేయడం గమనార్హం. వాస్తవంగా హ్యూమన్ రైట్స్ లో కాలం చెల్లిన కార్డు పట్టుకొని అధికారులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మద్యం షాపులో గ్లాసులు వాటర్ ప్యాకెట్లు విక్రయించరాదని అక్కడ తాగేందుకు వీలు కల్పించకూడదని నిబంధనలు చెబుతున్నప్పటికీ మద్యం శాపము బారుగా మార్చి విక్రయాలు జరుగుతున్న సంబంధిత అధికారులు చోద్యం చూడడంపై సర్వత్ర విమర్శలు వెల్లు వెతుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ఇంత తత్తంగం జరుగుతుంటే మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి ఇంకా ఎంత దారుణంగా ఉంటుందో ఇట్టే ఊహించవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు మద్యం షాపుపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.






# తెలంగాణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వివాహ వేడుకలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జి భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

లి శంకర్ పల్లీ మండలం జన్వాడ గ్రామ మాజీ ఎంపీటీసీ తలారి మైసయ్య అన్నయ్య కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు... యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్ వివాహ వేడుక లో పాల్గొన్నారు.షాబాద్ మండలంలోని దామర్లపల్లి గ్రామానికి చెందిన కమ్మరి ఆంజనేయులు చారి కూతురు వారి వివాహం ఎం ఎస్ గార్డెన్ లో ఘనంగా జరుగుతున్న వేడుక లో ముఖ్య అతిథిగా చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ . హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.వెంకన్న గూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వారి వివాహ వేడుకలో పాల్గొన్నారు....తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి వివాహ వేడుక జిఎంఆర్ ఏరిన కన్వెన్షన్ హాల్ లో నూతన వధూ వరులను ఆశీర్వదించిన భీమ్ భరత్ రాచమల్ల రమేష్ కుమారుని వివాహ వేడుక అతిథి కన్వెన్షన్ లో నూతన వధూ వరులను ఆశీర్వదించారు.... ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య , చేవెళ్ళ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు గణపురం ప్రసాద్ , శబరి , బాల కృష్ణ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు......



# చిట్టిగిద్ద గ్రామ పంచాయతీ సెక్రటరీ కి ఎల్ ఈ డి లైట్ ల అందజేత మాజీ ఉప సర్పంచ్ ఎర్వ శ్రీహరి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

వికారాబాద్ జిల్లా...నవాబ్ పేట్ మండల పరిధి చిట్టిగిద్ద పంచాయతీ సెక్రటరీ కి ఎల్ . ఇ .డి లైట్స్ అందచేసిన మాజీ ఉప సర్పంచ్ ఎర్వ శ్రీహరి. ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఇక మీద ఎలాంటి అవసరాలు ఉన్నా తన వంతు కృషి చేస్తానని , త్వరలో గ్రామానికి కావలసిన కనీస వసతుల పైన దృష్టి పెట్టి నా తరపున చిట్టిగిద్ద గ్రామ పంచాయతీ కి ప్రణాళిక ప్రకారం అన్ని సహాయసహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో జి.ఆనందం జి.శ్రీనివాస్. డి సుధాకర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉప ముఖ్యమంత్రిని కలసిన బొడ్డు శ్రీనివాస్

**చీడికాడ:**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రిని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం విశాఖ విమానాశ్రయం లో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ, సి డబ్ల్యూ సి సభ్యులు గిడుగు రుద్రరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి ఈ ప్రాంతంలో పరిస్థితులను వివరించారు. ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సహకరించాలని పార్టీ బలోపేతానికి సంపు మా సహకారాలు అందించాలని కోరారు.



# వద్దన్నా వదలని వాన

**- వస్తే అతివృష్టి లేదంటే అనావృష్టి అన్న చందనంగా కొన్ని గ్రామాల పరిస్థితి**

**నీలగిరి వార్త ఆగస్టు 17 వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా లోని పలు మండలాలలో వరుణ దేవుడు వదలడం లేదు పది రోజుల నుండి ప్రతిరోజు కురుస్తున్న వర్షంతో గ్రామాలలో రైతులు కలవరం చెందుతున్నారు.వస్తే అతివృష్టి లేదంటే అనావృష్టి అన్న చందనంగా కొన్ని గ్రామాల పరిస్థితి మారింది వరుణ దేవుడు అలా కరుణ చూపిస్తున్నాడు.కొన్ని గ్రామాలలో తనివి తీర వర్షాలు పడుతున్నాడంతో ఆనందం వ్యక్తం అవుతున్న మరోవైపు ప్రతిరోజు ఏదో ఒక సమయంలో మోస్తారు వర్షాలు పడుతుండడంతో ఇబ్బంది పడుతున్నారు.సాగు చేసిన పంట పొలాల్లో పాటు సాగుకు సిద్ధంగా ఉన్న పొలాలలో కలుపు మొక్కలు కూడా విపరీతంగా పెరుగుతున్నడంతో రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. ఆయా గ్రామాల పరిధిలో రోజువారి పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుందని ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు.



# రేపు వికారాబాద్ లో బీజేపీ సమావేశం

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేశ్ కుమార్**

**తాండూరు, ఆగస్టు 17 :**



వికారాబాద్ లో ఈ నెల 19న బీజేపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తునట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేశ్ కుమార్ తెలిపారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఈ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన తర్వాత మొదటిసారి వికారాబాద్కు విచ్చేయుతున్న ఈ సందర్బంగా, పార్టీ తరఫున నిర్వహించబడుతున్న విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం వికారాబాద్లోని తేజా ఫంక్షన్ హాల్ లో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అన్ని మండలాల కార్యకర్తలు, బీజేపీ అభిమానులు విస్తృత స్థాయిలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# మా ఊరికి బస్సు వేయండి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి మండలం తాళ్లపూడి అన్నదేవరపేట, పెద్దేవం గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామస్తులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కొవ్వూరు పట్టణం లో ఏపీ ఆర్టీసీ బస్సు డిపో ఉండి కూడా కొవ్వూరు నియోజకవర్గం లోని తాళ్లపూడీ మండలం ప్రజలు ప్రక్కనే వున్నా తాళ్లపూడి అన్నదేవరపేట పెద్దేవం గ్రామస్తులకు ఏలూరు జంగారెడ్డిగూడెం రాజమండ్రి వెళ్ళుటకు బస్సు లు లేవుఅని జంగారెడ్డిగూడెం బస్ లన్నియు పంగిడి, దేవరపల్లి మీదుగా వెళుపోతున్నాయి.. గోపాలపురం, జంగారెడ్డిగూడెం వెళ్ళుటకు సర్వీస్ లు తాళపూడి మండలం ప్రజలకు లేక వ్యయ ప్రయాసలు భరించవలసి వస్తుంది. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ పథకం అమలు అవుతున్న .. బస్సులు కూడా పెంచిన్నారు అని ప్రభుత్వం చెబుతుంది.

మా గ్రామస్తులకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామ ప్రజలు ఉచిత బస్సు సౌకర్యాన్ని పథకం అందుబాటులోకి రావడం లేదని దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధులు ఆర్టీసీ అధికారులు చొరవ చూపి తొందర్లోని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని సీనియర్ తెలుగుదేశం నాయకులు కొప్పాకు జవహర్ విజయానంద కుమార్ స్థానికగ్రామస్తులు ప్రయాణికులు కోరుకుంటున్నారు .



# మన్యంలో ఎడతెరిపిలేని వర్షం

**జనజీవనానికి అంతరయం**

**రహదారులు బురద మాయం కావడంతో వాహన సోదరులకు తీవ్ర ఇబ్బందులు**

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో అల్లూరి జిల్లా మన్యంలో కుండపోత వర్షం కురుస్తుంది దీంతో వాహన సాధకులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. మండల కేంద్రాల నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే రహదారులు అద్వానంగా తయారయ్యాయి ప్రధానంగా పాడేరు నుండి జిమాడుగుల వరకు ఎన్ హెచ్ 516ఈ రహదారి బురద మాయం కావడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లాడపుట్టు



వద్ద వంతెన పొంగి వర్షపు నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.అలాగే చింతపల్లి నుండీ నర్సీపట్నం వెళ్ళే మార్గంలో ఉన్న కలవాటు కొట్టు



కోవడంతో పూర్తిగా రాకపోకలు స్తంభించిపోయాయి. మారుమూల ప్రాంతాల నుండి మండల కేంద్రానికి రావడానికి వాగులు వంకలు పొంగి పొర్లుతుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోనితో మన్యంలో వాగులు వంకలు పరవళ్ళు తొక్కుతున్నాయి. సతత్వర చర్యలు తీసుకోవాలి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు

**లోతుట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయాలి**

**ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి**

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు.రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, అన్ని శాఖలు సమన్వయంతో లోతుట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదివారం టెలికాన్ఫరెన్స్ లో జిల్లాలోని అధికారులు ముఖ్యంగా జలవనరులు, రెవిన్యూ, పోలీసు,రవాణా, మత్స్యశాఖ, పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు, వ్యవసాయ తదితర శాఖల అధికారులు వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. కావలసిన జనరేటర్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దండోరా వేసి ప్రజలకు అప్రమత్తం చేయాలన్నారు. నిత్యావసర సరుకుల పంపిణి పై ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్ అండ్ బి, ఈపిడిసిఎల్, వైద్య ఆరోగ్య, మత్స్య సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు అప్రమత్తం అవసరమన్నారు. మత్స్యకారులు ఎవరు వేటకి వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను తుఫాన్ రిలీఫ్ కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైనచోట్ల లోతట్టు ప్రాంత ప్రజలను ముఖ్యంగా గర్భవతులు, పాలిచ్చు తల్లులు, చిన్నారులు, వృద్ధులను, వైద్య సహాయం అత్యవసరంగా కావలసినవారిని ప్రత్యేక శ్రద్ధతో పునరావాస కేంద్రాలకు తరలించేందుకు కావలసిన ముందస్తు చేర్యలు చేపట్టాలన్నారు. అలాగేఎక్కడైనా రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగితే పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ ఆఫీసర్స్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, ప్రత్యేక ఉప కలెక్టర్లు, చింతూరు డివిజనల్ స్థాయి ఆదికారులు, వివిధ శాఖల అధికారులు సంబంధిత మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్లు ఉన్నారు.



# దేవరకొండలో ఉట్ల పండుగ

**దేవరకొండ నీలగిరి వార్త**

భారతీయ హిందూ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ప్రతి సంవత్సరం శ్రీకృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని ఉట్ల పండుగ కొనసాగుతుందని శ్రీ మల్లికార్జున స్వామి పెద్ద రామాలయం ధర్మకర్త పగిడిమర్రి రఘురాములు అన్నారు. ఆదివారం రామాలయం ఎదురుగా వైభవ వేతంగా ఉట్ల సంబరాలు నిర్వహించామని తెలిపారు. పట్టణంలోని ప్రజలు విశేషంగా హాజరయ్యారని ఆనందాల మధ్యన జరిగిన ఉట్ల సంబరాలు అలరించాయని తెలిపారు. అనంతరం ఒంటి సంభంపై యువకులు ఎక్కి భూరే ప్రసాదాలను చేజిక్కించుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేత అయిన వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేష్ యాదవ్ , నేతాల వెంకటేష్ యాదవ్ ,మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, యాదవ సోదరులు పట్టణ పుర ప్రముఖులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ సిల్వర్ జూబ్లీ క్లబ్ సర్వసభ్య సమావేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది ఈ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు పాల్గొనగా క్లబ్బు అభివృద్ధికి భవిష్యత్తు కార్యాచరణ తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాయిని మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, కోశాధికారి ఆలంశ, కార్యవర్గ సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ ధర్మశాస్త్ర సేవ సమాజ్ ఆధ్వర్యంలో ఉట్ల విజేతలకు సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక పాత రామాలయం వద్ద నిర్వహించిన ఉట్లు కొట్టుడు కార్యక్రమం లో విజేతలుగా నిలిచిన ధర్మ సేవకులకు శ్రీ ధర్మశాస్త్ర సేవా సమాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ మల్లికార్జున పెదరామాలయం వద్ద వారికి బహుమతులు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మం సంస్కృతి సాంప్రదాయాల కోసం సంస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్న మణిదీప్, చిలువేరు అజయ్ కుమార్, కర్నాటి మణిదీప్, అంజి మామ, జిల్లా వెంకటేష్, గంజి రాజేష్, సతీష్, ధర్మశాస్త్ర సేవా సమాజ్ పాల్గొనడం జరిగినది



# పిడుగు పాటు కి 30 గొర్రెలు మృతి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చోడవరం మండల పరిధిలోని దుడ్డుపాలెం గ్రామంలో పిడుగు పాటు కి 30 గొర్రెలు మృతి చెందాయి. ఆదివారం ఉదయం యాదా ప్రకారం గొర్రెలను మేపు కోసం గ్రామ శివారులకు తరలించారు. అయితే అనుకోని విధంగా ఉరుములు మెరుపులు రావడంతో మేతమెస్తున్న గొర్రెలపై పిడుగు పడడంతో మృతి చెందాయి. వీటిలో కుర్మదాసు తాతా రావు కి చెందిన 20గొర్రెలు, మొల్లి గోవింద వీ 5,కుర్మాదాసు రమణ వి 5 అనే గొర్రెల ఉన్నాయి. దీంతో గొర్రెలు కాపర్లు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మృతి చెందిన గొర్రెల విలువ రెండు లక్షల పై ఉంటాదని భావిస్తున్నారు. వీరికి విపత్తు నివారణ సహాయం అందించాలని కోరుతున్నారు.



# నాంచారమ్మ అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలి

నాంచారమ్మ అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో సీతారాంపురం నాంచారమ్మ నగర్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ నాంచారమ్మ తల్లి దేవాలయాన్ని వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ చల్లని తల్లి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ముఖ్యఅతిథిగా వచ్చిన నాయకులను సన్మానించారు. పట్టణ ప్రజలు భక్తితో అమ్మవారికి బోనాలు పట్టువస్త్రాలు మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ కుంభం రేణుక, శ్రీ శ్రీ నాంచారమ్మ దేవాలయ చైర్మన్ కుంభం రాజేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, జావిద్ బేగ్, అన్నమయ్య రాము, మన్యం మల్లేష్ యాదవ్, కోల నాగరాజ్, కోడి శివ, మొగిలి లింగయ్య, వెలుగు ఉప్పలయ్య, శ్రీరామ శ్రీను, వెలుగు యాదగిరి, రాచూరి శ్రీనివాస్, వెంకన్న, యాట వెంకన్న, కంది రవి, వెలుగు రవి, నారాయణ చారి, చెరుకు సాయి, సైదులు, వెంకన్న, హరి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా చల్లగా ఉండాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో సూర్యాపేట పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఊర రామమూర్తి యాదవ్, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలోగల ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించిన అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దీవెనలతో సకాలంలో వర్షాలు పడ్డాయని, అమ్మ దయతో పగలంతా సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. వీరి వెంట మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, షఫీ ఉల్లా, జ్యోతి కరుణాకర్, ఫరూఖ్ తదితరులు ఉన్నారు.



# దేవరకొండ స్వర్ణ రథం సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం మాడవీధుల చుట్టూ రథయాత్ర సేవలో పాల్గొన్నందుకు స్వర్ణ రథ కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణ రథం ఏర్పాటు చేశారు.స్వర్ణ రథము అద్భుత శిల్ప కళ నైపుణ్యముతో తెలంగాణ రాష్ట్రంలోనే ప్ర ప్రథముగా వాసవి మాతకు బంగారు పూతతో చేయబడిన స్వర్ణ రథం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈరోజు ముఖ్యఅతిథిగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈరోజు 7 గంటలకు పుణ్యాహవాచనం పంచాంగం ప్రాశనం రక్షాబంధనం యాగశాల ప్రదేశం గోమాత పూజ దీపారాధన తదుపరి మహా గణపతి హెూమం బాల త్రిపుర సుందరి హెూమం శ్రీ వాసవి మాత హెూమం మరియు ఆవాహిత దేవత ప్రధాన కలశ ఆవాహన హెూమాలు జరిగాయి ఈ యాగాలలో 50 హెూమగుండాలలో 250 మంది దంపతులు హెూమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో స్వర్ణరత కమిటీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య కార్యదర్శి వనపర్తి మురళి కోశాధికారి వాసా వెంకటేశ్వర్లు కార్యనిర్వాహక కార్యదర్శి రాచమల్ల వెంకటేశ్వర్లు పట్టణ ఆర్యవ సంఘం అధ్యక్షులు చీదళ్ల వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ దొడ్డి వెంకటేశ్వర్లు కర్నాటి జనార్ధన్ గుండా రాజారావు సముద్రాల సహదేవ్ నీల సంజీవ్ కుమార్ , ఉప్పల శ్రీనివాసులు కర్నాటి పురుషోత్తం సోమ నరేందర్ గోవింద సుమన్ ఆలంపల్లి ప్రవీణ్ వాసవి మహిళా సభ్యులు పందిరి జ్యోతి చీదల్ల శ్రీదేవి నీలా స్వప్న రాచమల్ల గీత సముద్రాల రేణుక సింహం కుంచకూరి శిరీష మంచి కంటి పద్మ కుంచకూరి రవళి తదితరులు పాల్గొన్నారు





# విద్యుత్ ఆర్డినెన్స్ ను కన్వెన్షన్ చేయాలి

## టీ.జీ. UEEU జిల్లాకార్యదర్శి కోటగిరి వెంటనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 17**

మునగాల :- రాష్ట్ర విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న 20వేల మంది కార్మికులను కన్వర్షన్ జేఎల్ఎం, ఎల్డిసి, సబ్ ఇంజనీరింగ్ చెయ్యాలని టీ.జీ. యు.ఈ.ఈ. యు.సిఐటియు అనుబంధం జిల్లా కార్యదర్శి కోటగిరి వెంకటనారాయణ మేనేజ్ మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

ఆదివారం సిఐటియు కార్యాలయంలో (TG UEEU) తెలంగాణ యూనైటేడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు అనుబంధ సంఘం 2వ మండల మహాసభ చందా సైదిరెడ్డి అధ్యక్షతనలో జరిగిన మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి %ు+ ఖజుజుఖ% జిల్లా కార్యదర్శి కోటగిరి వెంకటనారాయణ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలోని మీటర్ రీడర్స్ ను, బిల్ కలెక్టర్లకు నెలసరి వేతనాలు చెల్లించాలని కోరినారు ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, యూనియన్ కంపెనీ కమిటీ ఆర్గనైజర్ సెక్రెటరీ సైదిరెడ్డి, యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు మామిడి గోపయ్య, పాల్గొన్నారు

అనంతరం యూనియన్ నూతన కమిటీని తొమ్మిది మందితోని ఎన్నుకోవడం జరిగింది యూనియన్ గౌరవాధ్యక్షులు బచ్చలకూర స్వరాజ్యం, అధ్యక్షులు చింత సతీష్, కార్యదర్శి ఎం నాగరాజు, కోశాధికారి పి కిరణ్ ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.



# బహుదొడ్డి స్వరాజ్యం ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

## సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 17**





మునగాల: మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామ సిపిఎం పార్టీ నాయకురాలు బహుదొడ్డి రామారావు, సతీమణి బహుదొడ్డి స్వరాజ్యం,ఆశయ సాధనకోసంకృషిచేయాలని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు ఆదివారం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె అంతిమయాత్ర అనంతరం గ్రామపంచాయతీ దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ,తెలంగాణసాయుధ పోరాటం తదానంతరం జరిగిన పోరాటంలో కొక్కిరేణి గ్రామం ప్రముఖమైన పాత్ర పోషించిందని వారన్నారు కొక్కిరేణి గ్రామంలో ధనిక రైతుకుటుంబానికి చెందిన బహుదొడ్డి స్వరాజ్యం సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు బహుదొడ్డి రామారావు గారి కుటుంబం పైన అనేక రకాల నిర్బంధాలు జరిగినప్పటికీ పార్టీ అభివృద్ధికోసం మొక్కవోని ధైర్యంతో కృషి చేశారని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు, బహుదొడ్డి స్వరాజ్యం కొక్కిరేణి గ్రామరాజకీయాల్లో చెరగని ముద్ర వేశారనివారన్నారు,

ఈకార్యక్రమంలో సిపిఎంజిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు,సిపిఎం జిల్లా కమిటీసభ్యులు ఎస్కే సైదా, మిట్టగడుపుల ముత్యాలు, వట్టెపు సైదులు సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు, కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న,మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సిపిఎం మండలకమిటీసభ్యులు రేఖ లింగయ్య,సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ సాంబయ్య, ములకలపల్లి సైదులు, వట్టెపు చిన్న సైదులు,మామిడి గురుమూర్తి, మామిడి లింగయ్య, తదితరులు పాల్గొని జోహార్ అర్పించారు పెంచారు.

# వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

**మిర్యాలగూడ/ నీలగిరి వార్త/ ఆగస్టు 17**



మిర్యాలగూడ మండలం బి. అన్నారం గ్రామానికి చెందిన వడ్డే వెంకటేశ్వర్లూ చంద్రకల దంపతుల కుమార్తె రామాదేవి %-%వెంకటేష్ వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వారితో పాటు అన్నారం గ్రామ యువ నాయకుడు కాతోజు వినోద్ కుమార్, వెంకటేశ్వర్లూ మధు, వంశీ తదితరులు హాజరై ఆశీర్వదించారు.

# విజయవంతమైన ప్రజా సంకల్ప వేదిక సమావేశం

**మార్కాపురం టౌన్ ఆగస్టు 17, నీలగిరివార్త:**

ప్రజా సంకల్ప వేదికను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయుటలో భాగంగా ఆదివారం ప్రకాశం జిల్లా మార్కాపురం లోని ప్రజా సంకల్ప వేదిక కార్యాలయం లో దక్షిణ కోస్తా జిల్లాల ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి హాజరై క్షేత్ర స్థాయిలో ప్రజా సంకల్ప వేదిక బలోపేతానికి సభ్యులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు మన రాజ్యాంగం కల్పించిన హక్కులను క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పరచాలని కోరారు.



# మాన్యం భూములపై మందకృష్ణ మాదిగ కి వినతి పత్రం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ దళితులకు ఇచ్చిన ఇనాం మాన్యం భూములు కబ్జాకు గురవుతున్నాయని దేవరకొండ దళితులు ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగకు వినతి పత్రం అందించారు. కబ్జాదారుల నుండి దేవరకొండ గ్రామ శివారులో సర్వే నం 346 బాల్వత ఇనాం మాన్యం దళితుల భూములు కబ్జా కు గురవుతున్నాయి. ఇట్టి భూములు నిజాం దొరలు దళితులకు బతుకు దేవురు కోసం ఇవ్వగా గత 70 సంవత్సరాలనుండి నుండి కస్తూలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు.ఈ భూములు ఇప్పుడు కోట్లకు పడగెత్తగా వాటిపై దేవరకొండ అగ్రకులవర్ణలా వారు, మాజీ సైనికులు ప్రజాప్రతినిధులు, అధికారుల అండ దండలతో కాబ్జలకు పాల్పడుతూ మా పొట్ట కొడుతున్నారు. ఈ విషయంపై కలెక్టర్ కి ఆర్డిఓ తాసిల్దార్ కి విన్నపించుకున్న కబ్జాదారుల ఆగడలకు అంతు లేకుండా పోతుంది. మాకు న్యాయం చేయాలనీ దళిత బిడ్డ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి విన్నపించడం జరిగింది.దళితుల పై ఈ అమానుషం సరికాదని ఈ విషయంపై కలెక్టర్ కి తో మాట్లాడి చేర్య తీసుకోనే విదంగా మాట్లాడతామనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో అంకూరి సుగుణయ్య, పొట్ట చంద్రమౌళి మాతంగి శ్రీను, వస్కుల సత్యం,ఎం రామస్వామి పొట్ట ఆనంద్ అంకూరి ప్రసాద్ అంకూరి శివ పొట్ట విజయ్ మాతంగి శేఖర్ మాతంగి పవన్ పొట్ట ప్రభు మాతంగి వంశీ తదితరులు పాల్గొన్నారు.



# కంటి సమస్యలను పరిష్కరించమే కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ లక్ష్యం

**గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు17:**

పేదలకు కంటి సమస్యను పరిష్కరించేందుకే కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ లక్ష్యమని గట్టుపల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం అన్నారు. ఆదివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యం తో ఉచిత కంటి శిబిరాన్ని స్థానిక నాయకులు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చెర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మీ, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిరుపేద కుటుంబలకు ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారని అన్నారు. కంటి శిబిరాలకు అపూర్వ స్పందన వస్తుందన్నారు.దండు యాదగిరిరెడ్డి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం,కంచుకట్ల సంపత్, మాజీ జెడ్పిటిసి నామని గోపాల్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్, దోర్నాల అంజయ్య, కర్నాటి శ్రీనివాస్, దోర్నాల భరద్వాజ్, నా మన బుచ్చయ్య,సామల యాదయ్య,రావుల పర్వతాలు ఉపేందర్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమం కోసమే పి ఎ సి ఎస్ లు ఎమ్మెల్యే బండారు

**చీడికాడ: నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతు శ్రేయస్సు కొరకే ఏర్పాటు చేయబడ్డాయని రైతులందరూ కూడా సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం అందించే ప్రతిఫలాలు పొందాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రం లోని తులసి కళ్యాణ మండపంలో చీడికాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా నియమితులైన గవిరెడ్డి జగన్నాథం, డైరెక్టర్లతో ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో రైతుల శ్రేయస్సుకొరకు ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని, అలాంటి సంఘాల ద్వారా ప్రభుత్వం అందించే రుణాలను సబ్సిడీ రుణాలను కూడా పొందవచ్చునని తద్వారా రైతుల అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే సూచించారు, సహకార సంఘాలు కూడా సంఘంలో లేని రైతులకు కొత్త వారికి సభ్యత్వాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే నగదు తోపాటు 7000 రూపాయలను రైతులకే నేరుగా ఖరీఫ్ సీజన్ కి అందించడం జరిగిందని, రైతుల సంక్షేమం కొరకే ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కొరకు సాయి శక్తుల శ్రమిస్తూ సూపర్ శిక్ష పథకాలను అందించడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు సొసైటీ సీఈఓ మజ్జి వరహాల దొర, గుమాస్తా తాతం నాయుడు, కూటమి నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

## పల్లా నర్సింహా రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజా సమస్యలపై నిత్యం కమ్యూనిస్టులు నిరంతర పోరు సల్పిస్తారని పిలుపునిచ్చారు.ఆగస్టు 20నుండి 22 వరకు కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం లో జరగనున్న సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆదివారం నాడు పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ దేవరకొండ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో ఎల్ వన్, ఎల్ టు,ఎల్ త్రీ లీస్టులతో సంబంధం లేకుండా అధికారులు నిజమైన అర్హులను గుర్తించి ఇళ్లను కేటాయించాలని సొంత స్థలం లేని పేదవారికి ఇళ్ల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ప్రభుత్వం అనేక షరతులు పెట్టినప్పటికీ నిజమైన అర్హులను గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారని ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన అర్హులకే కేటాయించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, నియోజకవర్గ సభ్యులు దేప సుదర్శన్ రెడ్డి, ఎండి మైనొద్దీన్,బొమ్మ అచ్చయ్య, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, నూనె వెంకటేశ్వర్లు,జూలూరి వెంకట్రాములు తదితరులు వున్నారు



# అగ్రికల్చర్ యూనివర్సిటీ కోసం స్థల పరిశీలన

## నీటిపారుదల శాఖ పౌరసరఫరాల, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

## పాలకీడు మండలం గుండ్ల పహాడ్ పరిధిలో

**నీలగిరి వార్త పాలకీడు**

వ్యవసాయ కళాశాల నిర్మాణానికి పాలకీడు మండలం,గుండ్లపహాడ్ పరిధిలోని ప్రభుత్వ భూమి, హుజూర్నగర్ మున్సిపాల్టీ పరిధిలోని సర్వే నంబర్ 1041 ప్రభుత్వ భూములు అనువుగా ఉంటాయని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హుజూర్ నగర్ నియోజకవర్గం లో ప్రభుత్వ వ్యవసాయ కళశాల నిర్మాణాని కై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులతో కలిసి పాలకీడు మండలం గుండ్లపహాడ్ రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములని, హుజూర్నగర్ రెవిన్యూ పరిధిలోని 1041 ప్రభుత్వ భూములని పరిశీలించారు.ఈ భూములకి రోడ్డు కనెక్టివిటీ ఉందని,సాగు చేయుటకి భూములు అనువుగా ఉన్నాయని , నాగార్జున సాగర్ ఎడుమకాల్వ ద్వారా సాగు నీరు సైతం అందుతుందని వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులకు వివరించారు.

ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ జానయ్య, డీన్ ఝాన్సీ రాణి, డి ఎస్ ఎ వేణు గోపాల్ రెడ్డి,లింగయ్య,జిల్లా ఎస్పి కే నరసింహ,ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్లు కమలాకర్,నాగార్జున రెడ్డి, ఎ ఓ కళ్యాణ చక్రవర్తి,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి ,ఆగస్టు 17:**

దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ సోషలిజం సెక్యులరిజం స్ఫూర్తితో వచ్చిన భారత రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకురావాలని కుట్ర చేస్తుందని,మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాడాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు.ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన పార్టీ మీటింగ్ ల ఆయన పాల్గొని మాట్లాడారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇందిర మైండ్లు మంజూరు చేయాలని కోరారు. చాపల మారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిన శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ, ఖమ్మం రాములమ్మ, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆలయాల అభివృద్ధి

## - ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కాంగ్రెస్ ప్రభుత్వంలో సూర్యాపేటలో ఉన్న ఆలయాలు అభివృద్ధి చెందాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం తాళ్లగడ్డ లోని శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో దేవాలయాల అభివృద్ధి మరుగున పడింది అన్నారు. గత 30 సంవత్సరాల నుండి తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో బోనాలతో,వస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 30 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఈ దేవాలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకునే వారని దానిలో భాగంగా దేవాలయానికి సిసి నిర్మాణం చేయాలని కమిటీ సభ్యులు అడగగా 12 లక్షల నిధులతో నేడు సీసీ నిర్మాణం జరిగిందని తెలిపారు. శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధి కి సహాయ సహకారులు అందిస్తామని హామీనిచ్చారు. 2026లో జరిగే బోనాల పండుగకు దామోదర్ రెడ్డి వస్తారని తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు సూర్యాపేట పట్టణ ప్రజలందరికీ ఉండాలన్నారు. సూర్యాపేటలో ఎటువంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అభినయ్, బైరు దుర్గయ్య, నాగుల వాసు, శనగాని రాంబాబు గౌడ్, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, బొడ్డు సాయి కృష్ణ, ఆలేటి మాణిక్యం, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మిట్టపల్లి రమేష్ జన్మదిన వేడుకలు

## జన్మదినం సందర్భంగా దత్తసాయి మందిరంలో మొక్కలు నాటిన మిట్టపల్లి రమేష్-శ్రీదేవి దంపతులు.

**శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం క్రమశిక్షణ కమిటి చైర్మన్ బండారు రాజా, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ఇతర ఆర్యవైశ్య ప్రముఖులు.**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జన్మదినం, పెళ్లిరోజు సందర్భంగా ప్రతిఒక్క ఆర్యవైశ్యుడు ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వేంకటేశ్వర్ రావు ఇచ్చిన పిలుపుమేరకు సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు మిట్టపల్లి రమేష్ తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం క్రమశిక్షణ కమిటి చైర్మన్ బండారు రాజా, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ లు అన్నారు. ఆదివారం మిట్టపల్లి రమేష్ జన్మదినం సందర్భంగా సూర్యాపేట జమ్మిగడ్డలో గల దత్తసాయి మందిరంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సామాజిక బాధ్యతగా భావించి వారి వారి జన్మదినం, పెళ్లిరోజు లలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, రాచకొండ శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, వాసవి క్లబ్ జిల్లా కోశాధికారి వెంపటి శబరి నాథ్, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, సహాయ కార్యదర్శి సోమా ప్రవీణ్, జూలకంటి నాగరాజు దత్తసాయి మందిరం ఇంచార్జ్ రవీంద్రబాబు, రాము, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మడేలయ్యా స్వామి జల బిందెల ఊరేగింపు


**,మునగాల,ప్రతినిధి నీలగిరివార్త:ఆగస్టు 17**

మునగాల:మండల కేంద్రంలోరజకుల కులదైవం సీతాలమ్మ సమేత మడేలయ్యా పోతురాజు స్వాముల దేవాలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహాల ప్రతిష్టాపన మహొూత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆదివారం మండల కేంద్రంలో దేవాలయ నిర్మాణ కమిటీ మరియురజక సంఘం ఆధ్వర్యంలో జల బిందెల ఊరేగింపు ప్రదర్శన అంగరంగ వైభవంగా నిర్వహించారు, గ్రామంలోని ప్రతి ఇంటి నుండి రజక ఆడపడుచులు తలపై జల బిందెలు పెట్టుకొని, డప్పు సప్పులు మేళతాళాల ఊరేగింపుల నడుమ ఉత్సాహంగా గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు,అనంతరం గ్రామంలోని చెరువుగట్టు నందు నూతనంగా నిర్మాణం చేసుకున్న మడేలయ్యస్వామి దేవాలయానికి చేరుకొని నూతనంగా ప్రతిష్టించనున్న సీతాలమ్మ ,మడేలయ్యా, పోతురాజు స్వామి విగ్రహాలకు జల బిందెల నీళ్లతో జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు, అదేవిధంగా ఆదివారం ఉదయం నూతన దేవాలయ ప్రాంగణంలో పురోహితులు వారణాసి బుజ్జి రామయ్య శాస్త్రి, వారణాసి కిషోర్ శాస్త్రి ల ఆధ్వర్యంలో గణపతి పూజ, హొమం నిర్వహించారు,

ఈకార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు ముక్కోల్ల వెంకటేశ్వరరావు, దేవాలయకమిటీ అధ్యక్షులు తంగేళ్ల నాగేశ్వరరావు, దేవాలయ నిర్మాణ కమిటీసభ్యులు మరియు రజక సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేడు విద్యా సంస్థలకు సెలవు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాల కురుస్తున్న భారీ వర్షాల సందర్భంగా అన్ని విద్యాసంస్థలకు ఈ నెల 18వ తేదీన (సోమవారం) ఒకరోజు సెలవు ప్రకటించామని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రైవేట్ విద్యా సంస్థలు ఒకరోజు పాఠశాలలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు.విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అల్పపీఠం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# నగరం ముంపుకు గురికాకుండా శాశ్వత చర్యలు చేపట్టా

## ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక

### వరద నీటి తీవ్రత స్థాయి అంచనాకు సమన్వయం తో పనిచేయాలి

### - భద్రకాళి బండ్,చిన్న వడ్డేపల్లి చెరువు, ఐసిసిసి కేంద్రాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన.....

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగరం ముంపుకు గురికాకుండా ప్రణాళిక ప్రకారం శాశ్వత చర్యలు చేపట్టాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక అధికారులను ఆదేశించారు. ఆదివారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి భద్రకాళి బండ్,చిన్న వడ్డేపల్లి చెరువు, ఐసిసిసి కేంద్రాల్లో క్షేత్ర స్థాయి పర్యటించి సమర్థవంతంగా వరద ముంపు ను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు.భద్రకాళి చెరువు సమీపంలో ముంపు గురయ్యే ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్ తదితర లోతట్టు ప్రాంతాల్లో ముంపు గురయ్యే ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, బృందావన్ కాలనీ, సంతోషిమాత కాలనీ గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి 12 మోరీల వద్ద వరద నీటి ప్రవాహం పరిశీలించి, అనంతరం చిన్న వడ్డపల్లి చెరువును పరిశీలించి కట్ట మల్లన్న చెరువు నుండి వచ్చే వరద నీటి వల్ల చిన్న వడ్డపల్లి చెరువును ముంపునకు గురయ్యే సమీప ప్రాంతాలు ఎస్ ఆర్ నగర్, సాయి గణేష్ కాలనీ, ప్రజలను సురక్షితంగా పునరావస కేంద్రాలకు తరలించడం, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ప్రత్యేక అధికారి శశాంక మాట్లాడుతూ నగరం లో వరద నీటి తీవ్రత స్థాయి అంచనాకు వివిధ విభాగాలు సమన్వయం తో పనిచేయాలని అన్నారు. వరద నీటి తీవ్రత, స్థాయిని అంచనా వేయాల్సిన అవసరం ఉందని, నగరం లోని లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురికాకుండా భద్రకాళి బండ్ ఇన్ లెట్ వద్ద వాస్తవ సామర్థ్యం ఎంత? ఎంత ఇన్ ఫ్లో వస్తుంది ? ఎంత ఔట్ ఫ్లో వెళు తుంది? లెవెల్స్ ఇంత ఖచ్చితం గా ఉన్నప్పటికీ ఎందుకు ఔట్ ఫ్లో వెళుతుంది? వంటి విషయాల అధ్యయనానికి ఇరిగేషన్, బల్దియా, ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాలు సమన్వయం తో



స్ట్రీమ్ లైన్ చేసుకోవాలని సక్రమం గా లెవెల్స్ , సామర్థ్యాన్ని నిర్వహిస్తూ ఇన్ ఫ్లో ఔట్ ఫ్లో కు అనుగుణం గా భద్రకాళి నిలువ సామర్థ్యాన్ని పెంచి వరద ముంపు కు గురికాకుండా నీటిని నిలువరించేలా చర్య లు చేపట్టాలని అన్నారు. గ్రీన్ ఏరియా లోకి నీరు చేరకుండా చూడడం తో పాటు లోతట్టు ప్రాంతాలకు వరద ప్రభావితం కాకుండా చూడాలని, నీరు ప్రవహించే గరిష్ఠ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైన్ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు.చిన్న వడ్డేపల్లి ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే క్రమంలో కట్ట మల్లన్న చెరువు నుండి చిన్న వడ్డేపల్లి చెరువుకు నీరు చేరే క్రమంలో మధ్యలో గల లోతట్టు ప్రాంతాల్లో ప్రధాన డ్రైన్ లు, స్ట్రాం వాటర్ డ్రైన్ లు లేకపోవడం వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నాయని అంతే కాకుండా ఇన్ ఫ్లో వచ్చినప్పుడు గేట్ లెవెల్స్ మేంటెన్ చేస్తూ వంద ఫీట్ల రోడ్ లో ఉన్న ఎస్ ఆర్ నగర్ ప్రాంతం లో అధిక సామర్థ్యం తో మేజర్( పెద్ద) డ్రైన్స్ నిర్మిస్తే సహజ ప్రవాహం ఎప్పటికపుడు వెళ్ళిపోయే అవకాశం ఉందని అన్నారు.

అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తూ వర్షాకాలం నేపద్యం లో నగరం లోని ప్రతి చెరువుకు సంబంధించి నీటి ప్రవాహం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో కు సమాచారం ప్రతి వార్డు ను ఎప్పటికపుడు అప్రమత్తం చేసే సమాచారం వెళ్లేల ఐ సి సి సి కు అనుసంధానం చేస్తూ వాతావరణం లో సంభవించే మార్పులను ఆలారం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ కేవలం చేయాలని వరద నీటి ప్రత్యేకాధికారి అన్నారు.అంతకు ముందు నగరానికి చేరుకున్న ప్రత్యేకాధికారిని కమిషనర్ మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ రవికుమార్ వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ గోల్కొండ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ శనివారం సందర్భంగా నగర వెంకటేశ్వర స్వామి వారికి

### - ప్రత్యేక పుష్పాలంకరణ పూలంగి సేవ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జై శ్రీమన్నారాయణ ,శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామివారి దేవాలయం లో శ్రావణ మాసం నాలుగవ శనివారం సందర్భంగా ఉదయం స్వామి వారిని వేల సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. సాయంత్రం శ్రీ స్వామి వారికి ప్రత్యేక పుష్పాలంకరణ పూలంగి సేవ అర్చకులు శ్రీధరాచార్యులు గావించినారు . సాయంత్రం స్వామివారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఇట్టి కార్యక్రమాలలో సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం లడ్డూ, అన్నప్రసాద వితరణ చేశారని సేవా సమితి సభ్యులు మరియు దాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ ఈ ఓ ఏలపాటి రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాస చార్యులు తెలిపారు.




# ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో ముత్తారం రక్షిత మంచినీటి ప్రాజెక్ట్‌ను పరిశీలించిన నాయకులు

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 17

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు ముదిగొండ మండలం, ముత్తారంలో ఉన్న రక్షిత మంచినీటి ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఈ ప్రాజెక్ట్, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పూర్తిగా నిరాదరణకు గురైంది.ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌ను తిరిగి ఉపయోగంలోకి తీసుకువచ్చి, మండలంలోని గ్రామాలకు శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రాజెక్టు సర్వీసింగ్ పనులను పరిశీలించి తనకు నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మండల నాయకుడు మల్లెల అజయ్‌ను ఆదేశించారు.అందుకు అనుగుణంగా, మల్లెల అజయ్ మాజీ సర్పంచ్ తాళ్ళ నాగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్యతో కలిసి ప్రాజెక్ట్‌ను సందర్శించారు. విజయవాడ నుంచి వచ్చిన సాంకేతిక నిపుణులను కలిసి, పనులను త్వరగా పూర్తి చేయాలని వారు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా త్వరలోనే స్థానిక గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందనుంది.



# వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి, చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 17.

ముదిగొండ మండలం, వెంకటాపురం గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హాజరయ్యారు. పాలేరు నియోజకవర్గ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ లక్ష్మణ్ సోదరి రచన శ్రీ వివాహానికి విచ్చేసిన వీరు, నూతన వధూవరులైన రచన శ్రీ - శ్రీనివాసచారిలను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు రాయల నాగేశ్వరరావు దంపతులకు పట్టువస్త్రాలు బహూకరించి, వారి భవిష్యత్ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. పెళ్లి వేడుకలో పాల్గొన్న వారి కుటుంబ సభ్యులతోనూ, ఇతర అతిథులతోనూ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు, పాత్రికేయులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఆదివాసి సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆదివారంకాశిబుగ్గ అంబేద్కర్ సెంటర్లో ఆదివాసీ సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 24వ తారీఖున హనుమకొండ జిల్లా అంబేద్కర్ భవన్లో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కరపత్రం పోస్టరు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు .వరంగల్ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ గుడిమల్ల క్రాంతి పి డి ఎం కోరిక ఉదయ్ సింగ్ పిడిఎఫ్ రమా చైతన్య మహిళా సంఘం నాయకురాలు ఖంపెల్లి ప్రవీణ్ పౌర హక్కుల సంఘం నాయకులు ఐ ఎఫ్ టి జిల్లా నాయకులు మహబూబ్ ఖాన్ డాక్టర్ కొంతెం. కృష్ణ తెలంగాణ జేఏసీ కన్వీనర్ కాశిబుగ్గ కొంగర వరుణ్ విప్లవ్ సమాచార హక్కు చట్టం సాధన సమితి. K రాజేందర్ iftu M కుమారస్వామి K రమేష్ D సదానందం A శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

### ఎఫ్డి డి డి ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తేజ్ లోహిత్ రెడ్డి

ఆదివారం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న FDDI (Footware Design Development Institute) Hyderabad ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ తేజ్ లోహిత్ రెడ్డి, I.A.S., దర్శించుకున్నారు అంతరం వేద పండితులు పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న తదితరులు వున్నారు.



# శ్వేతార్కలో ప్రారంభమైన గణపతి అర్ధ మండల దీక్షలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు 2025 గణపతి అర్ధమండల దీక్షలు నేడు ప్రారంభమయ్యాయి ఇందులో భాగంగా పలువురు భక్తులు గురు స్వాములు నేడు ఈ గణపతి దీక్ష ను స్వీకరించారు బ్రహ్మశ్రీ అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దీక్ష స్వీకరణ పూజలు నిర్వహించారు అనంతరం దీక్ష స్వాములకు మాల నియమాలు మరియు పూజా విధానాలు వివరించారు అనంతరం భక్తులందరికీ దీక్ష స్వాములకు తీర్థ ప్రసాదించాలని అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు.



# పాడేరు ఎమ్మెల్యే గ్రామ పరిసరాల్లో మావోయిస్టులు కదలిక

### ఏఓబి ఎస్ జెడ్ సి కార్యదర్శి సురేష్ ని పట్టుకున్న పోలీసులు

### రెండు తుపాకీలు స్వాధీనం

### మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ద్

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలో శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు స్వగ్రామమైన కిల్లంకోట రాసగుప్ప పరిసర ప్రాంతాల వద్ద మావోయిస్టులు కదలికలు ఉన్నాయని ముందస్తు పక్క సమాచారం అందడంతో పోలీసులు ఆపరేషన్ చేపట్టారు. దీంతో ఏవోబి ఎస్ జెడ్ సి పెదబయలు, కోరుకొండ కమిటీ సభ్యుడు చైతో అలియాస్ నరేష్ తో పాటు మరికొందరు పోలీసులపై కాల్పులు జరపడానికి ప్రయత్నం చేయగా చాకచక్యంగా నరేష్ పోలీసులకు పట్టుబడ్డాడని, మిగతావారు పరాయారని అల్లూరి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్ ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్ పి మాట్లాడుతూ చైతో అలియాస్ నరేష్ ఒడిశా రాష్ట్రం కొర్రపుట్టి జిల్లా బలియాపుట్ గ్రామానికి చెందిన వాడని 2011లో 15 సంవత్సరాల వయసులో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు, పార్టీ విప్లవాత్మక పాటల ద్వారా ప్రేరేపన పొంది మొదట ఒడిశాలోని కొరాపుట్ జిల్లాలో బందుగావ్ నారాయణపట్నం ప్రాంతాలకు తరలి వెళ్లి (జె ఎన్ ఎం )జననాట్య మండలి బృందంలో చేరాడానీ అన్నారు. దయ ఎస్ జెడ్ సి ఎం అతన్ని మోస్ట్ పార్టీలో చేరమని ప్రేరేపించిండంతో 2012లో పార్టీ సభ్యత్వం తీసుకొని నందాపూర్ ఏసీ కి బదిలీ చేయబడ్డాడని అతనికి సింగిల్ షాట్ ఆయుధం ఆలివ్ గ్రీన్ యూనిఫామ్ ఇచ్చారన్నారు. అక్కడ సంవత్సర కాలం పాటు పని చేస్తూ 2013లో ఏఓబి ఎస్ జెడ్ సి సాంకేతిక విభాగ బృందానికి బదిలీ ఆయాడన్నారు. శంకర్, మోట్టూరు జోగారావు తో కలిసి పనిచేస్తారని 2013 నుండి 2016 వరకు ఏఓబి ఎస్ జెడ్ సి సంకేతిక బృందంలో పని చేశాడనీ అన్నారు. 2017లో ఏసీఎంగా పదోన్నతి లభించిందని, 2017 నుండి 2023 వరకు అతను కట్ ఆఫ్ ఏరియా బోయిపరిగూడ ప్రాంతాల్లో ఏఓబి ఎస్ జెడ్ సి కమాండర్ గా పనిచేసాడనీ అన్నారు. 2022 లో కట్ ఆఫ్ ఏరియా కమిటీ గా బాధ్యతలు ఇవ్వడం జరిగిందన్నారు. 2025 లో డివిజనల్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు తీసుకొని పెదబయలు కోరుకొండ ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నారన్నారు. 2016లో పాల సముద్రం ఈవో ఎఫ్ 2017 కృష్ణవరం ఈవో ఎఫ్, 2018 నేషనల్ పార్క్ ఏరియా ఈవో ఎఫ్, సిజి, 2020 మెట్టగూడ, ఈవో ఎఫ్, 2021మర్రిపాకలు,తీగల మెట్ట, పెబ్బంపల్లి ఈవో ఎఫ్ నేరల్లో పాల్పడ్డాడనీ అన్నారు.9 మి.మీ. పిస్టల్ - 01,9 మి.మీ. లైవ్ మందుగుండు సామగ్రి 04,303 రైఫిల్ విత్ మ్యాగజైన్ 01,303 లైవ్ మందుగుండు సామగ్రి 02,కిట్ బ్యాగులు 03 మావోయిస్టు సాహిత్యం వస్తువులు అతని వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.నిషేధిత సంస్థ పాత బావ జలన్ని కలిగి ఉందని, మిగిలిన మావోయిస్టు కేడర్ ను



జనజీవనంలోకి రావాలని పోలీసుల ముందు లొంగిపోవాలన్నారు.నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులకు మద్దతు ఇచ్చిన వారికి, ఆశ్రయం కల్పించిన,ఆహారం అందించడం,ఏదైనా సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రాంతంలోని మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారాన్ని వెంటనే తెలియజేయాలని ప్రజలను కోరారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అన్నద సత్రాల వలె ఎర్రగొండపాలెం ప్రభుత్వ బీసీ బాలురు వసతిగృహం..?

వార్డెన్లకు కొమ్ముగాస్తున్న ఓ క్షేత్రస్థాయి అధికారి తీరు పై పలు అనుమానాలు..?

దీనికే మరొక పేరు బాలుర బీసీ సం"క్షామ" వసతి గృహం..?

అది పేరుకు మాత్రమే సంక్షేమ వసతి గృహం..?

అక్కడి విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతం..?

విషపురుగుల మధ్య విద్యార్థుల జీవనం..?

వీధి కుక్కలతోనే విద్యార్థుల భోజనం..?

బహిర్భూమికి కేంద్రంగా మారిన స్మశానం..?

జైలును తలపిస్తున్న వసతి గృహం..?

నిమ్మకు నీరెత్తినట్లుగా డివిజన్ స్థాయి అధికారి వైనం..?

ఓ లస్కర్ కు ఉండిగం చేస్తూ..వాపు చూసి బలము అని మోసపోతున్న ఓ వార్డెన్ తీరు..?

**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ :**

**నీలగిరి వార్త**

వివరాల్లోకి వెళితే ప్రకాశంజిల్లా ఎర్రగొండపాలెంలో గల బాలుర బీసీ వసతి గృహం అధికారుల నిర్లక్ష్యానికి, బాధ్యత లేని సిబ్బంది యొక్క అలక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని చెప్పుకోవడానికి కూడా సిగ్గుపడేంతగా వసతి గృహ వాతావరణం ఉండడం బీసీ సంక్షేమశాఖకు సిగ్గుచేటు అనే చెప్పుకోవాలి. పై అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో లెక్కలేని తనంతో విధులు నిర్వహిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ పై ఎన్ని అభియోగాలు వస్తున్నప్పటికీ, జవాబుదారీ లేని తనంతో ఇష్టానుసారంగా విధులు నిర్వహించడం గమనార్హం.మీడియా ముందు తల్లి ప్రేమను నటిస్తూ, విద్యార్థుల పై సవతి తల్లి ప్రేమను చూపించడం ఈ హాస్టల్ వార్డెన్ ప్రత్యేకత.ఒక ప్రభుత్వ సంక్షేమ అధికారి అయి ఉండి,వసతి గృహానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తులని పిలిపించుకుని తన ఆఫీసు రూములో రాజకీయ కలాపాలు అలాగే వర్గ కలాపాలు ఎందుకు నిర్వహిస్తున్నాడో,రాష్ట్ర



సంక్షేమ శాఖకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వసతి గృహంలోకి విష పురుగులు వస్తున్నాయని భయపడి పోయిన విద్యార్థులు ఎన్నిసార్లు వార్డెన్ కు కంప్లైంట్ చేసినా,విని విననట్లుగా నటిస్తూ,నిజాలు మీడియా ముందు చెప్పిన పిల్లలను విచక్షణా రహితంగా తన సిబ్బంది చేత వంటి మీద వాతలు పడేలా కొట్టించిన వార్డెన్ తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల వ్యక్తిగత కార్యకలాపాలు ముగించుకోవడానికి దగ్గరలోనే ఉన్న స్మశాన వాటిక దిక్కైపోయిందని,అసలు ఇది ప్రభుత్వ సంక్షేమ గృహమా,లేక సమస్యల సంక్షోభ గృహమా అని తల్లిదండ్రులు వాపోతున్నారు.మరోపక్క వసతి గృహానికి చుట్టూ కంచెగాని,కాంపౌండ్ వాలు గాని లేకపోవడంతో రాత్రి సమయంలో ఎవరెవరు వచ్చి పోతున్నారో తెలియక గృహంలోని విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ భయభ్రాంతులకు గురవుతున్నప్పటికీ, అక్కడి సిబ్బంది పట్టిపట్టనట్లుగా ఉండడం ఏమిటని,రేపటి రోజు తమ పిల్లలకు ఏదైనా హానీ జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు విష జ్వరాల బారిన పడినప్పటికీ వారికి ఫస్ట్ ఎయిడ్ కిట్ లేకపోవడం అత్యంత విచారకరం. విద్యార్థులు నిద్రించడానికి ఐరన్ బెడ్స్ అందుబాటులో ఉన్నప్పటికీ



వాటిని విప్పదీసి ఒక మూలన పడేయడం,విద్యార్థులను కటిక నేల మీదే పడుకోబెట్టడమేమిటని అసలు ఇక్కడి వాతావరణంలోని విద్యార్థులను చూస్తే జైల్లో మగ్గిపోతున్న ఖైదీలుగా ఉన్నారేగాని విద్యార్థులుగా లేరని,విద్యార్థుల పట్ల మీరు ఇంత వివక్ష ఎందుకు చూపిస్తున్నారని,ఇదేనా మీ ఉద్యోగ ధర్మం అని ప్రశ్నించిన జర్నలిస్టులను ఏక వచన అసభ్య పదజాల పదాలతో అవమానించినట్లు మాట్లాడడం, నీకు దిక్కున చోట చెప్పుకో,నీకు నచ్చిందే రాసుకో అని అక్కడ ఉన్న సిబ్బంది అంటున్నారు అంటేనే, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మరియు హాస్టల్ వార్డెన్ ల తలబిరుసుతనం ఏ పాటిదో మనకు అర్థమవుతుంది.వసతి గృహం చుట్టూ అపరిపరిశుభ్రంతో పాటు,మురికి కంపుకొట్టే దుర్వాసనల మధ్య విద్యార్థులు తమ జీవనం గడపడం నిజంగా శోచనీయం.రూల్స్ అండ్ రెగ్యులేషన్ ప్రకారంగా ఒక సంక్షేమ వసతి గృహానికి ఎన్ని వసతులు ఉండాలో,వాటిలో ఏ ఒక్కటి లేకపోయినప్పటికీ అన్ని వసతులు ఉన్నట్లుగా బోగస్ రికార్డు లెక్కలు చూపిస్తున్న వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని,అతనిని వెనకేసుకొస్తున్న అధికారులపై కూడా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.పేపర్లో వచ్చిన వార్తల ఆధారంగా హాస్టల్ ను విజిట్ చేయడానికి వచ్చిన డివిజనల్ అధికారి అక్కడి విద్యార్థులతో మాట్లాడి నిజ నిజాలు తెలుసుకొని విద్యార్థులని వాతలు పడేలా కొట్టిన విషయం నిజమేనని తెలుసుకున్నప్పటికీ హాస్టల్ వార్డెన్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పర్యవేక్షణ నిమిత్తం వచ్చిన డివిజనల్ స్థాయి అధికారి ఎర్రగొండపాలెం బీసీ వసతి గృహానికి ఎనభై లక్షలు మంజూరు చేయిస్తానని హాస్టల్ సిబ్బందికి ఇచ్చిన హామీని డివిజనల్ అధికారి ఎప్పుడు నెరవేరుస్తారో చూడాల్సివుంది.. ?ఇప్పటికైనా క్షేత్ర స్థాయి అధికారులు వారి వారి కార్యాలయాలకు మాత్రమే పరిమితమై,కనీస పర్యవేక్షణ పదవి నిర్వహణ బాధ్యతలను నిర్లక్ష్య ధోరణితో నిర్వహిస్తుండడంతో జిల్లాలో పలు బీసీ సంక్షేమ వసతి గృహాల స్థితిగతులు దిక్కులేని,సత్రాలు వలె కనిపిస్తున్నాయంటూ ఇప్పటికే పలు పత్రికల్లో పక్క ఆధారాలతో సహా ప్రచురితమైనప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టుగా క్షేత్రస్థాయి అధికారులకు ఇరువురు వార్డెన్లకు మధ్య ఒప్పందం ఎంత బలంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది..? ఇక పై ఇరువురు అధికారులు ఇలానే ప్రవర్తిస్తారో..? ప్రవర్తనలలో పరిపక్వతం చూపుతారో వేచి చూద్దాం..? (తరువాయి భాగం వెలువడనున్న కథనాలతో చర్చించుకుందాం..)

## రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో డాక్టర్ లయన్ ఆడెపు రవీంద్ర కు ఉత్తమ సామాజిక సేవకు కాకతీయ మహానంది అవార్డు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక సేవ దురంధరుడు రేషన్ డీలర్ గా ప్రస్థానం మొదలుపెట్టి వ్యాపారంలో ఎదుగుతూ సామాజిక సేవ పై మక్కువతో శ్రీ బాలాజీ క్రియేషన్స్ సేవా సంస్కృతి పదంలో విస్తరించి పేదలకు అందులకు కళా అధికారులకు మండలిగా నిలిచి ఆర్థిక సాయం అందిస్తూ, వర్తక సంఘంలో పద్మశాలి సంఘం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు లైన్స్ క్లబ్ లో చేరి వైద్య శిబిరాలు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అన్నదాన కార్యక్రమాలు చేస్తూ ఆపద అన్నవారికి అపర్ణ హస్తం అందిస్తూ నిస్వార్థ సేవకు గాను రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో మహా నంది అవార్డు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు మనకు ఇచ్చి దాన్ని నలుగురికి పంచుతూ సేవ చేయాలనే ఆశయంతో కార్యక్రమాలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.




## పోగొట్టుకున్న ఐఫోన్ అప్పగింత సీఐ మచ్చ శివకుమార్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ నక్కలగుట్ట కు చెందిన ఇందిరా అనే మహిళ షాపింగ్ నిమిత్తం హనుమకొండ చౌరస్తాగరాగా ఆమె తన లక్ష 30 వేల రూపాయల విలువగల ఐఫోన్ ని పోగొట్టుకున్నది ఆమె సి ఈ ఐ ఆర్ పోటోలో నమోదు చేయడమే కాకుండా వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయగా, హనుమకొండ పోలీస్ వారు వెంటనే స్పందించి అట్టి ఫోన్ ని గుర్తించి ఆమెకు అప్పగించడం జరిగినది ఫోన్ ని గుర్తించి అప్పగించడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ సిబ్బంది అశోక్ రావుఫ్ లను సిఐ అభినందించారు.




## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో గీసుగోండ,సంగెం మండలాలు, గ్రేటర్ వరంగల్ 15,16,17 వ డివిజన్లకి చెందిన సమన్వయ కమిటీ సభ్యులతో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న వారికి తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందని,ఎవరు నిరుత్సాహపడకూడదని కార్యకర్తలను కోరారు.పట్టుదలతో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు.ప్రజలకు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలి అని,సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్న తీరును పరిశీలించారు.స్థానిక సంస్థల గెలుపు అత్యంత కీలకం అని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రత్యేక కార్యకర్త శ్రమించాలన్నారు.నియోజకవర్గంలో గత సమావేశాలు గ్రామ,మండల స్థాయిలో జరిగిన తీరును గ్రామాల వారిగా అడిగి తెలుసుకున్నారు.స్థానిక సంస్థల గెలుపు అంటే గ్రామాల గెలుపు, ప్రజల గెలుపు అని, బూతు స్థాయి నుండి శ్రమించాలని అని,50 మంది ఓటర్లకు ఒక కార్యకర్తను నియమించుకోవాలన్నారు.ప్రతి కార్యకర్త ఓటరుతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు విని, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తేనే ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందన్నారు.బిఆర్ఎస్,బీజేపీ పార్టీల వైఖరి ఎండ కట్టాలని సూచించారు.



## గోనుగుంట్ల వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**మార్కాపురం టౌన్ నీలగిరి వార్త ప్రతినిధి:ఆగస్టు 17**

మార్కాపురం. కంభం రోడ్డులో గల కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలోని కళ్యాణ మండపం నందు గోనుగుంట్ల వారి వివాహ మహోత్సవంలో పాల్గొని.వధూవరులనుఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మరియు వైయస్సార్ పార్టీ నెల్లూరు జిల్లా పరిశీలకుడు జంకె వెంకట్ రెడ్డి గారు



## పేద ప్రజలు ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

**స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.**

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం చాగల్ గ్రామానికి చెందిన బేబీ అఫ్ రంగు వంశీ %ం/శీ% ప్రభాకర్ కి 2లక్షల 50వేల రూపాయల విలువ గల ఎల్.ఓ.సీని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే గారి దృషికి రావడంతో వెంటనే స్పందించి తమకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా %ూాజ%ని అందించిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన ఏపియూడబ్ల్యూజే 69 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**మార్కాపురం , ఆగష్టు 17,నీలగిరి వార్త ప్రతినిధి:**

జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ఏపియూడబ్ల్యూజే 69 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా సర్వ జన ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణి చేశారు.అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ మాట్లాడుతూ జర్నలిస్ట్ ఉద్యమ పితామహుడు, నేషనల్ హెరాల్డ్ పత్రిక సంపాదకుడు మానికొండ చలపతిరావు ఆధ్వర్యంలో 1957 వ సంవత్సరం ఆగస్టు 17 వ తేదిన ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్లూజే) ను స్థాపించడం జరిగిందని అన్నారు. నాడు కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 17 మంది సభ్యులతో ఏర్పడిన సంస్థ నేడు తెలంగాణ రాష్టం లో 10 వేల మంది, ఆంధ్రప్రదేశ్ రాష్టంలో 10 వేల మంది సభ్యులకు పైగా నేడు దేశంలోనే అతిపెద్ద జర్నలిస్ట్ సంఘంగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు గారి ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల హక్కులు, సంక్షేమం కోసం పత్రికా ప్రమాణాలు, విలువల కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టులకు వెంటనే త్వరితగతిన అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలనీ, హెల్త్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ పాలసీ సౌకర్యాన్ని, ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఆయన పాలక వర్గాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె బాజీవలి, జిల్లా కోశాధికారి దారివేముల బాబి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె అన్ను, బి. సుబ్రమణ్యం యూనియన్ నాయకులు డి. జగన్ మోహన్ రెడ్డి, ఎస్ కె రఫీ, ఎస్ కె మస్తాన్, బి.బాలక్రిష్ణ, కల్లూరి వెంకటేశ్వర్లు(వార్త), వై.సుబ్బారావు, ఎస్ కె ముకుందర్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలునిలబెట్టుకోవాలి

**మార్కాపురం , ఆగష్టు 17,నీలగిరి వార్త ప్రతినిధి:**

మార్కాపురం పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు పట్టణ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె యం రఫీ, పట్టణ కార్యదర్శి పి రూబెన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చింది, కానీ సమస్యలు పరిష్కరించకుండా కార్మికుల ఉపాధి దూరం చేసే వర్క్ ఔట్సోర్సింగ్ విధానాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.ఆప్కాస్ పద్ధతిని రద్దుచేసి టెండర్ విధానాన్ని తీసుకువచ్చి కాంట్రాక్టర్లకు కట్టబెట్టే ప్రయత్నం వ్యతిరేకించారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్ ,సెమి స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన వారికీ ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా తొలగించటం జరుగుతున్నదని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని మరియు ఆ కుటుంబం లో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సమ్మె కాలపు ఒప్పందాలను వెంటనే అమలు చేయాలనీ, కార్మికులకు కనీసవేతనాలు 26000/వేతనం ఇవ్వాలని, షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. మహాసభలో గత రెండు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలు కార్యక్రమాలను కార్యదర్శి ప్రవేశపెట్టగా మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే సుబ్బరాయుడు, జి హరి, పి సలాం ఖాన్, పి శ్రీను, ఎం చెన్నకేశవులు, ఏ రమణ, చిన్న రాయుడు, బ్రహ్మం, ఇమాంసా, మహేష్, శేషి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

